**STATE GOVERNMENT PENSIONERS ASSOCIATION.AP. SGPA AP.GUNTUR. Dr B R Ambedkar Konaseema dt AMALAPURAM**

## పే స్లిప్ డౌన్లోడ్ చేసే విధానం.

రెండు పద్ధతులు లలో పేస్లిప్ ప్రతీనెల మనకు మనమే డౌన్లోడ్ చేసుకోవచ్చు. అవి.

1)CFMS సైట్ లో పే స్లిప్ డౌన్లోడ్ చేసుకోవడం.

2) HERB Pay Roll Service లో పే స్లిప్ డౌన్లోడ్ చేసుకోవడం . ఈ రెండు పద్ధతులు గురించి వీటిలో పేస్లిప్ ప్రతీనెల మనమే డౌన్లోడ్ ఎలా చేసుకోవచ్చో చూద్దాం!!!

cfms అంటే Comperhensive Financila Management Systeem. ఈ సైట్ Government of Andhra Pradesh ,Finance Dept. వారిచే నిర్వహించ బడుచున్నది.

http://cfms.ap.gov.in

గుగుల్ సెర్చ్ బార్ లో పై లింక్ ఎంటర్ చేసి క్లిక్ చేసి మనం ఈ సైట్ లోకి ప్రవేశించవచ్చు.

పై సైట్ క్లిక్ చేయగానే ఓపస్ అయిన విండోలో

1) Login

2) Update HR Data

3) Employee Servicesl

4) Help Desk

5) Training కనిపిస్తాయి.

ఇందులో మనం ఎలా లాగిన్ కాగలం?

cfms site లో Ligin అగుటకు మనకు మన cfms ID తెలియాలి.

cfms ID 8అంకెలతో కూడిన సంఖ్య.

2020 దాటిన తరువాత పదవీ విరమణ పొందిన వారందరికి cfms నెంబరు సర్వీసులో ఉన్న కాలంలోనే ట్రెజరీ బిల్లులకు ఉపయోగించేవారు. అదే నెంబరు కొనసాగుతుంది.

2020కు ముందు రిటైర్ అయిన వారు వారికి కేటాయించబడ్డ PPO ID ని ఉపయోగించి తెలుకోవచ్చు. లేదా మీ STO గారిని కలసి cfms నెంబరు తెలుసుకోవచ్చు. ఈ క్రింది లింక్ పై క్లిక్ చేసి PPO ID ఎంటర్ చేస్తె cfms నెంబరు డిస్ల్పే అవుతుంది

http://treasury.apcfss.in/ap_pensions/index.php?service=empid_update

తరువాత cfms సైట్ http://cfms.ap.gov.in

ఓపస్ చేయండి.

మనం cfms site home page లో లాగిన్ పై క్లిక్ చేయండి.

ఈ సైట్ లో మొదటి సారి ఎంటర్ అవుతున్న న్యూయూజర్ కి పాస్వర్డ్ తెలియదు కనుక వారు క్రిందనీయబడిన Forget Password పై క్లిక్ చేసి ఓపన్ అయిన విండోలో మీ cfms number .cell number enter చేస్తే మీ సెల్ కు OTP పంపుతారు. ఆ పాస్వర్డ్ తో లాగిన్ అవ్వండి.

లాగిన్ అయిన వెంటనే మీ పాస్వర్డ్ మార్చుకొమ్మని సైట్ సూచిస్తుంది. మనం ఓ Cpital letter ,కొన్ని Small letters ఓ Special character , ఒక అంకె తో కూడిన పాస్ వర్డ్ మినిమమ్ 8characters తో సెట్ చేసుకోవాలి. (Example.Cfms@1234) పాస్వర్డ్ రీ ఎంటర్ చేసి కన్ఫర్మ్ చేసుకోవాలి. మన cfms number, Password సేఫ్ గా గుర్తుంచుకోవాలి. ప్రతీ మూడునెలలకొకసారి పాస్వర్డ్ మార్చుకోవలసిన ఇబ్బంది ఉంది.

*ఒక వేళ మనం మన password మరచిపోతే forget password option click చేసి ఓపన్ అయిన విండోలో మన cfms no ,మన రిజస్టర్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే మన రిజస్టర్ మొబైల్ కు ,మెయిల్ కు పాస్వర్డ్ వస్తుంది. దాంతో పైన సూచించిన విధంగా లాగిన్ కావచ్చు.

మనం cfms site లో ఎమిచూడగలం??.

మనం లాగిన్ లో ఓపన్ అయిన విండోలో Biometric , ESS అనేవి కనిపిస్తాయి. ESS పై క్లిక్ చేయండి . అక్కడ

1) Persional Information

2)Leave management.

3)Payroll Service

4)Miscellaneous

5)AGLI అనే ట్యేబ్స్ కనబడతాయి.

ఇందులో Pay roll Service option పై clik చేయండి.

Pay roll service లో జూన్ 2020నుండి పెన్షనర్ల పే పర్టుక్యులర్స్ ఉన్నాయి. ప్రతీనెల update చేయబడు తున్నాయి. అక్టోబర్ 2022 నెలకు కూడా మన పెన్షన్ వివరాలు అప్డేట్ చేయబడి ఉన్నాయి.

మనం మన పే స్లిప్ డౌన్ లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకో వచ్చు. cfms లో పే స్లిప్ డిస్ప్లే కాకపోయిన , వివరాలు రాక పోయినా , ఫోన్ నెంబరు మిస్ మేచ్ అని చూపినా మనం హెల్ప్ డెస్కు లో incident rise చేసేవిధానం ఇంతకు ముందే పోస్టు చేయడం జరిగింది. దానిని పరిశీలించండి.

cfms site లో ESSలో Persional information లో

Address details, Persional IDs, Photos and specimen signatures, communication details చూసుకోవచ్చు. తేడా ఉంటే edit option ద్వారా సంబందిత ధృవపత్రాలను స్కేన్ కాపీలను upload చేసి సరి చేసుకోవడం కూడా చేయవచ్చు. దీనికి మన DDO approval చేయవలసిన అవసరం ఉంటుంది.

cfms site ద్వారా మనం ప్రతీ సంవత్సరం మన ఇన్కమ్ టేక్స్ కు సంబందించిన సేవింగ్స్ వివరాలను ESS లో Income Tax Declarations లో ఆయా హెడ్ ఆఫ్ సేవింగ్స్ లో నమోదు చేసి సేవింగ్కు సంబందించిన రశీదు/ధృవపత్రం స్కేన్ చేసి అప్లోడ్ చేయాలి.

పెన్షనర్లు ప్రతీ సంవత్సరం జనవరి పిబ్రవరి నెలలలో ఇవ్వవలసిన జీవన దృవపత్రం Annual Verufication Certificate (AVC) కూడా cfms నుండే సమర్పించ వచ్చు . మనమే మనఇంటి నుండే ఈ దృవపత్రం దాఖలు చేసుకొనే అవకాశంఉంది. మన కంప్యూటర్/ హేండ్రాయిడ్ సెల్ లో బయోమెట్రిక్ పింగర్ ప్రింట్ డివైజ్ కనెక్ట్ అయి ఉండాలి. లేదా ఫేసియలో యాప్ డౌన్లోడ్ చేసుకొని మనం మన సెల్ నుండే అప్లోడ్ చేయవచ్చు. ఆపై మన DDO Approve చేయాలి.Action వివరాలు మనకు display లో కనబడతాయి.

## పే స్లిప్ డౌన్లోడ్ చేసుకొనేందుకు రెండవ విధానం గురించి :-

cfms సైట్ లో మాత్రమే కాక ఈ క్రింది చూపిన Finance Dept. Govt of AP కు సంబందించిన సైట్ ద్వారాకూడా పొందవచ్చు.

మీ Cfms number , Password cfms లో మాత్రమే సెట్ చేసుకొని వాటితో ఇక్కడ లాగిస్ కావాలి.

దీనికొరకు ముందు మనం పే రోల్ యాప్ మన హేండ్రాయిడ్ ఫోన్ లో ఈ క్రింది చెప్పిన విధంగా డౌన్లోడ్ చేసుకోవలసిఉంటుంది.,

http://off.bz/f1b6l5a

పై లింక్ క్లిక్ చేసి ఓపస్ అయిన విండోలో క్రింది చివరి వరకూ స్క్రోల్ చేసి Android cell phone ఉన్నవారు Download Pay slip

Android app పై క్లిక్ చేసి Pay roll app ను మీ ఆండ్రాయిడ్ ఫోన్ లో ఇనస్టాల్ చేసుకోండి* .

I Phone ఉన్నవారు Download Pay slip IOS app పై క్లిక్ చేసి Pay roll app ను మీ I Phone లో ఇనస్టాల్ చేసుకోండి

ఇనస్టాల్ అనంతరం మీ ఫోన్ లో Pay roll app instal అయి display అవుతుంది.

మీ ఫోన్ లో ఇన్ స్టాల్ అయిన Pay roll app పై క్లిక్ చెయండి.

ఓపని అయిన విండోలో సెలెక్ట్ పై క్లిక్ చేయండి.

మూడు ఆప్షన్స్ వస్తాయి.అవి

1.CFMS ID/ Employee ID . ఇక్కడ క్లిక్ చేసి ఓపన్ అయిన విండోలో మీ ఐ డి ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే పాస్వర్డ్ అడుగుతుంది. అది ఎంటర్ చేస్తే సైట్ ఓపన్ అవుతుంది. ఇది సర్వీసులో ఉననవారికి ఉపయోగకరం.

2 వ ఆప్షన్ Aadhar Based OTP. దీనిపై క్లిక్ చేస్తే మన ఆధార్ నెంబరు ఎంటర్ చేయమంటుంది. ఆధార్ లింక్ అయిన సెల్ కు OTP వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే సైట్ ఓపన్ అవుతుంది.

మూడవ ఆప్షన్ పెన్షనర్స్ కు ఉపయుక్తంగా ఉంటుంది.

పెన్షనర్స్ 3వ ఆప్షనో పై క్లిక్ చేయండి.

ఓపన్ అయిన విండోలో మీ సి ఎఫ్ ఎం యస్ నెంబరు, మీ పాస్వర్డ్ ఎంటర్ చెయండి.

వెంటనే మీకు సంబందించిన పెన్షన్ పేస్లిప్స్ నెలవారీగా జూన్ 20నుండి నేటివరకు డిస్ప్లే అవుతాయి.

మీరు ఏనెలకు సంబందించిన దానిపై క్లిక్ చేస్తే ఆనెల పెన్షన్ పే స్లిప్ ఓపన్ అయి పుల్ ఫారంలో కనపడుతుంది.

మీరు సేవ్ చేసుకోవడం, డౌన్లోడ్ చేసుకోవడం, ప్రింట్ చేసుకోవడం చేయవచ్చు* .కెకెవి నాయుడు, ప్రధానకార్యదర్శి. SGPA AP Dr.B.R.Ambedkar Konaseema dt.Branch. అమలాపురం . 9490905356